
# వెన్నెల మబ్బులు

శ్రీ బెల్లంకొండ చంద్రమౌళిశాస్త్రి

ప్రవాసిగా ఉన్న రామ్మూర్తి ఒత్తైన వెంట్రుకలు దూముడి వేసుకున్న కాంతమ్మ తలను చూస్తూ తలపుల తలుపులు తెరుచుకుంటున్నాడు!

నెఱ్ఱెలుపడ్డ నేలను చూస్తూ ఆర్ద్రికార్తె వచ్చినా ఆకాశాన చాటంత మబ్బుముక్క అవుపడక అవుపడక కొండచివర్ల కంట



కాపేసిన కళ్లకు కొత్తగా నీళ్లు పోసిన కుండవంటికి నల్లని మబ్బు ఎక్కడో దూరదూరాల కనిపిస్తే, స్వర్గానికి నిచ్చెన వేయాలని ఎడ్లకొట్టంలోకి వెళ్లి కోడెమెళ్లో మువ్వలు గలగల్లాడించి దుక్కిటెద్దు మెడ దువ్వాడు ముసలితాత రంగయ్య!

తలంటుకుని మేడమీద వెంట్రుకలు గోళ్లతో విరజిమ్ముకుంటూ సాంబ్రాణి పొగలతో ఆరబోసుకున్న కాంతమ్మ దీర్ఘ శిరోజాలలో చిక్కుకుపోయిన వలపు ములుపు తిప్పుకోలేక ఉద్విగ్నమైన తల పోతల కలపోతలలో ఊరిపోతున్నాడు రామ్మూర్తి!

నక్షత్రాలులేని అమావాస్య రాత్రంటి చిక్కని నలుపుల్లో ఆకాశమంతటా అలముకొన్న మేఘాలు చూసి నిద్రమానుకుని ఇంట్లోకి వస్తూ బైటికివెళ్లి ఆకాశాన్ని చూస్తూ మోక్షోన్ముఖమైన యోగిహృదయం వలె తానొక చినుకై, తానే ఒకవానై, తనే ఒకమబ్బుతునకై, కేవలం తను కొండ కొమ్ములూ - చరియలూ, అంతటా కప్పుకున్న మహామేఘమైనట్టు తన్మయోత్సాహంతో తాండవశివునిలా నందివంటి పందిరికింది పెద్దెద్దు మూపురంమీద చెయ్యి వేశాడు రంగయ్య!—

చీరసింగారించుకుని పొడుగ్గా పైటజార విడిచి మేడపై ముంగిటివసారాలో ఒక్కసారి అటునుంచి ఇటువచ్చి నిల్చుంది వంపుగా కాంతమ్మ!

తూర్పునెత్తాలమీద తింగిరివంగింది సొంపుగా!—

రామ్మూర్తిగుండెలో మోహం. రంగయ్య ఎండిన ఎదలో దాహం—

రామ్మూర్తికి, పెద్దచదువులేకా - అసలే ఆస్తిలేకా, పెండ్లికాలేదు! కొంచెం సాయిలా ఫాయిలామనిషి. పాతికేళ్లొచ్చి పల్లెకానందున ఊళ్లో ఉండేందుకు మొహంచెల్లక అటుతిరిగి ఇటుతిరిగి 'అల్లిపల్లి' చేరుకుని రంగయ్యగారింట్లో కమతం మీద పెత్తందారుగా కుదిరాడు!

రంగయ్య ముసిలాడై రెండో పెళ్లి చేసుకున్నాడు. మొదటి సమ్మంధం కొడుకు రామయ్య అమాయకుడు. ఇతని భార్య సూరమ్మకూ సవతితల్లికీ కుదరనందున, రంగయ్య మొదటకట్టిన మేడా, ఆస్తి రామయ్యకు పంచియిచ్చి పక్కన పూరిల్లు వేసుకు ఉంటున్నాడు-రంగయ్య, బ్రతికి చెడ్డరకం. ఇప్పుడున్న నాలుగెకరాలకొండ్రా పండితేనే బ్రతుకు! కాంతమ్మ రామయ్య బిడ్డ. భర్త వదిలేశాడు - అందకత్తెల్లో సుందరి కాంతమ్మ! రంగయ్యని తాతా అని పిల్చేవాడు రామ్మూర్తి! రామయ్యను మామా అంటూ మేడకు వస్తో పోతో ఉంటాడు రామ్మూర్తి! రంగయ్య తెల్సుకున్నాడు తన మనమరాలుమీద రామ్మూర్తి చూపు. కులంవాడు గదా. ఎవైనా ఫర్వాలేదని చూసీచూడనట్టు పూరుకున్నాడు. రంగయ్యభార్య వీరమ్మకూ ఇది తెలిసింది. ఆమె ఎంతపసుచుదైనా పూర్వకట్టుమనిషి! ఇటువంటివాటికి ఒప్పుకోదు!—'ఈయేడు 'ఛా' అని కొండ్రే వేయలేదా' ఎల్లాగురా 'దేముడా' అని రంగయ్య ఏడుస్తుంటే, 'ఊకొస్తా వీరమ్మ వెళ్లగొడితే. ఎప్పటికీ ఏమౌనని పెంచుకుంటున్న ఆశలూ - మాపుతే దూరమౌతాయి ఎట్లాగా భగవంతుడా' అని ఏడుస్తున్నాడు రామ్మూర్తి!! కాంతమ్మ మేడదిగి కింది అడుగు అన్నదు! ఆకాశంనుంచి వాన బొట్టు నేలమీద పడదు!—

కాంతమ్మను మరో సమ్మంధం వాళ్లు చూడ్డానికి వచ్చారు. తల్లిదండ్రులకు సమ్మతి అయింది కూడా! కాంతమ్మ 'ఊహూఁ' అన్నది! 'నాకసలే పెళ్ళొద్ద'న్నది! కాంతమ్మ ఇంతమటుకు రామ్మూర్తిని చూడకపోలేదు! ఎంతో చూసింది! ఇంతగా తనను చూస్తోందని రామ్మూర్తికి తెలీదు! చూసినా ఏం చూపులు! అర్థం లేకుండా చూడకూడదా! ఒక పటాన్ని చూస్తే, కాగితం నిండానో, అద్దానికో

ఇన్ని రంగులు పులిమినట్టనిపిస్తుంది! నానా వికృతంగానూ తోస్తుంది! దృష్టి ఉంచి చూస్తే, ఎంత చక్కని రేఖలు! ఎంత సొగసైన వర్ణాలు! ఇల్లా బొమ్మ బొమ్మలాకాక సాక్షాత్కారంగా తోస్తుంది! ఇంగులో కాంతి చూపు లెట్లాటివో!! —

గాలి — వానా వచ్చింది. పెద్ద పెద్ద మాకులే మొదలు కొట్ట అల్లాకదలవటు ఉండి, సొంతం కొత్తగజా చౌరికంటే ఎక్కువగా ఊగిపోయాయి! ఎన్నో కొమ్మలు విరిగాయి! ఎన్ని పూలో వడి జల్లినట్టు రాలిపోయాయి. ఇంతకూ చినుకు తక్కువ — చిత్తడి ఎక్కువ! నల్లటి మబ్బులు బూడిద రంగుగా మారి ఆకాశం సర్వశరీరానా విభూతి పూసుకున్న మహామునిలావుంది! — ఇదంతా చూసి రంగయ్య 'ఈపాలు సన్యాసమే' అన్నాడు! ఈ కరువు పరిస్థితుల్లో రామ్మూర్తిని ఇంట్లో ఉంచుకుని అన్నమూ, బట్టా గడపటం కష్టమే! కాని, పని కింత చేతికి, కాలికి అడ్డం వచ్చేవాడుగదా అని రంగయ్య!, — విస్తు విస్తుతూ చేరమాడుతుంది వీరమ్మ! రెండోది మనమరాలుమీద ఇతను వేసిన చూపుల వలలూ పసిగట్టింది! 'రామ్మూర్తినిక భరించలేం. కాలం బాగుంటే అప్పుడే కబురంపుదాం; వెళ్ళిరమ్మనండి' అన్నది రామ్మూర్తి వినిపించేగానే — రంగయ్యతో! రామ్మూర్తి కాళ్ళకింద భూమి జరిగిపోతోన్నట్టూ — గుండెల్లో రైళ్ళు — మెదడులో విమానాలూ, పరుగెత్తుతున్నట్టూ, కదలిపోయి స్త్రీమొహం వేశాడు! ఉంటానికిక వీలు లేదని తెలిసింది, పోవటానికి కాళ్ళురావటమూ లేదు! ఎక్కడికి పోయి ఏం కావాలో తోచక — ఉంటూనే ఉన్నాడు! ఏవో తోచీ తోచని పనులు నామాలుగా చేస్తూనే వున్నాడు! కాంతెమ్మ కరుణా కటాక్షాలను గవాక్షాలనిండా — కవాటాల గుండా, చూసి చూస, మరీ పిచ్చివాల కానపడ్డాడు! —

కాంతెమ్మకు కథలు తెల్సు! మొగుడు తన నెందుకు వదిలాడో తనకు మాత్రం తెలుసు! పైక అల్లా ఏమీ ఎరగనిదానిలా, అన్నీ ఎరిగినదానిలా నటించినా తనకా భర్తమీద అభిరక్తి లేక పోవటం, ఏమో అవటం, ఇతరులు కళ్లు మూసుకున్నారనకోటం! ఇల్లాకొద్ది కాలానికి ఎడబాటు!! పుట్టినింట ఎంత స్వేచ్ఛ — అంత ఇనప కటకటాల జీవితమూ-యౌవనపు పొంగును కుంగదీస్తున్నాయి! — రామ్మూర్తి సిక్కు పుష్టి — జబ్బల పొంగుతో నాగలి బుజం మీద పెట్టుకు నడుస్తోంటే బలరాముడేవుడిలా ఆమె భావించుకోగలిగి ఉంది! కత్తిగంటు పడని ఆ కొత్త మీసాలూ — గంప క్రాపూ — రెండు గోచీలూ తిప్పి పెట్టి అఫ్ హాండ్ షర్టు వేసుకుని పిల్లనగ్రోవి పాడుతో రంగయ్య ఇంటి ముందున్న పున్నాగ కొమ్మ పంగలో కూచుని ఉండే రామ్మూర్తిని చూసి మన్మధావతారంగా అనుకోకుండానూ లేదు!! ఏమైనా తాను నిందాకుండ! అతను ఓటి అటక! — ఒకరింటికి పక్క ఒకరిల్లు — కాని, ఆమె వల కెక్కువ ఎడం! రామ్మూర్తి ఈనాలు గైదు దినాలనుండీ రామ్మూర్తిలా లేకు పిచ్చివాడు! నిజంగానా? వ్యవసాయం సాగక ఇల్లా ఐనాడా?? — కాంతెమ్మ గుండెలో ఊటలు పుట్టినై!"

పంగలిలో పొన్నకొమ్మ
గున్నకోయిలే కూయదు!
బావా బావా పన్నీరూ!
బావను చూస్తే కన్నీరూ!! "

ఇల్లా భావాలు కవ్వించుకుని, — కవిత్వమూ తెలియదు, సంగీతమూ రాదు — ఎగసెగసి గొంతులో కంచుగంటలు గలగల లాడినటు పాడు తోంటే అది దివ్య గాంధర్వమే దేవగాంధార రాగంగా, నాశనమైన అనురాగాల బాధగా విన్న వాళ్లా నిలిచి చూశారు! మేడమీది పాటా — నీడకింది బాటా!! సినీమా పాటరా! దేంట్లోది ఇది? సినీమానే, పాటనే ఎరగనివాడు ఎరిగినటూ — ఎరిగినవాడు ఎవరూ ఎరగంది ఎరిగినట్టూ ఎగిరిపడు తోంటే — తిప్పుబాలయ్య తిప్పు 'అని మగోనాజూకు వాణ్ణనుకో నేవాడు చమత్కరిస్తోంటే' వాళ్ల వాదోపవాదాల మధ్యల్లో పాట పాము మెలికల్లా సతమత మౌతూగూడా 'గెలుపు నాదే' అన్నట్టు పాకేటు నడగపైకెక్కుతోంది! కాంతెమ్మ ఇంతవరకెప్పుడూ రామ్మూర్తిని బావా అని పిల్చిందిలేదు! — వీరమ్మకు కొత్త ఈపాట ధ్వనులు లోపలతిప్పుతూనే ఉన్నై!

రామ్మూర్తికి గట్టిగా చెప్పారు— 'ఇవాళ్ళించి నీవు సర్దుకో అబ్బాయి!' అని,— కంటకికడిగుసెల్లి కూర్చాడు — 'రంగయ్య తాతా — తాతా వస్తున్నా వెళ్లి మీకళ్లెదుటేవుంటా!' తన బట్టల చెతిసంచీ పుచ్చుకుని కాంతెమ్మ మెడకిందిగా, ముందుగా తలెత్తకుండా బాణంలా దూసుకుపోయాడు! కాంతెమ్మ ఎదలో బాణం బలంగా గుచ్చుకుని గిరగిరా తిప్పి ఎన్నిమెళ్ళో గిరాటు వెట్టింది! —

ఆకాశంమీద అల్లరిపిల్లలా ఉరికే మబ్బు ఆ పూరిసుట్టమీద పట్టింది — ఇహ వానలు సిసలు! పోయిన వరిపోయింది! జొన్నైనా పండుతుంద ముదురుగా మాగాణిలో వేసింది తాకటానికినీళ్ళదరిద్రమూ తీరుతుంది ఈ దెబ్బతో! అనిజనమంతా చూసిన వాళ్లు గూసినట్లా వాతావరణ శాస్త్రజ్ఞులలా ప్రచారం చేశారు!

కాంతెమ్మ కాంతిహీనంగా మెడ దిగింది. ఆ ఏకంటికవుపడే సర్వమూ ఎర్ర దరిద్రంగా తోచింది. ఇంతకంటె కాటక మేముంది? రాముయ్యకు కాస వ్రనాస పంటలు కలిసివచ్చాయి. వరిచలలో, గరుఖులలో జొన్నపైరు చిలకలవలె ఎగిరివస్తున్నది! చిత్త చిత్తగించదు స్వాతిసాగించదు. కూతుర్ని చూస్తే ఆ తలిదండ్రులకు కరువుకంటె ఎక్కువ బాధగావుంది—

తెల్లవారితే రకరకాలబిచ్చగాళ్లు! వంటి నిండా ఇంతిబూది పూసకుని, చంకకొక జోలె—చేతిలో పాతమూకుడులో ఒకకొత్త

అది ఒక పెద్ద కంపెనీ. ఆకంపెనీలో అక్కౌంటెంట్ ఉద్యోగానికి దరఖాస్తులు పంపుకోమని వారు పత్రికలలో ప్రకటనలు చేశారు. ఎందరో దరఖాస్తులు పెట్టారు. కంపెనీ యజమాని ఎందరినో పిలిపించి చూశాడు; ఒక్కరూ నచ్చలేదు. చివరకు మెల్లకన్ను, తొర్రిపన్ను, దొప్పచెవులు, దొడ్డికాళ్లు అడ్డతల మొదలైన అవలక్షణాలన్నిటితోనూ కూడుకొన్న మనిషి ఒకడు, యింటర్వ్యూకి వచ్చాడు.

"మీరు ఎన్నిరకాలు పద్దులు వెయ్యగలరని" యజమాని అతనిని అడిగాడు.

"ఇంతకు ముందునే పని చేసిన కంపెనీలో నాపని రకరకాల పద్దులు వ్రాయటమే నండి. మొత్తం మూడు రకాల పద్దులు వేసే వాణ్ణి. ఒకటి – ఆ కంపెనీ పెద్దకోసం వ్రాసేవాణ్ణి. ఎంత లాభంవస్తే అంతా, అందులో వ్రాసేవాణ్ణి. ఇంకొకరకం పద్దు – లాభాలు అసలే రానట్లు చూపేవాణ్ణి. ఈపద్దు మిగిలిన వాటాదార్ల కోసం. మూడో పద్దులో అంతా నష్టమే వస్తున్నట్లు లెక్కలు చూపెట్టేవాణ్ణి. అది ఇన్‌కంటాక్స్ వాళ్ల కోసం."

# వెన్నెల మబ్బులు

బిచ్చగాడు వీధివెంట! – 'ఇదేమిటమ్మా! పిడిరాయిలావుండి బిచ్చంట బిచ్చమేమిటి? ఏదన్నా కూలీచేసుకోరాదూ?' 'కాదమ్మా ప్రతీవాడికి కష్టంలేకుండా సుఖంకావాలి. ఇంతకంటే సుఖమైన వృత్తిలేదు మరిదేశములో!'–'అదీకాదమ్మా. పగలల్లా బిచ్చం సాయంత్రం మాదాకవళం–రాత్రిల్లు దొంగతనం! తాగుడూ, తందనాలూ! ఇట్లా తయారైనారు' అంటూ విదిలించే అమ్మా–మెదిలించే తల్లీనూ!!

కాంతమ్మ మేడ–ముంగిలికిచేరి, ఆఅమ్మాయిని చూసి, కళ్ళనీళ్లు కారుతోంటే పాట మొదలెట్టాడు!

ఒకపాటగాదు! ఒకరాగంగాదు! ఎవరి గుమ్మంముందుకు వెళ్ళి, ఏముఖం చూస్తే, ఏం మాటలు పాటలుగా పొంగివస్తయ్యో అల్లా ఆలాపించడమే! రాళ్లు నీళ్లు కారుతున్నై! కరుణాసముద్రాల అట్టడుగునుండీ గుబగుబ ఉబికి వచ్చేపాట! కాంతమ్మ ఒక్కడుగు వెనక్కూ ముందుకూ జరగలేక ఆగిపోయింది! పన్నెండర్లోవున్న నూరమ్మ వచ్చి పిడికెడుముష్టి వేసి, నుంచుని మరీ ఆపాట విన్నది! 'అయ్యో కాంతం. మన రామ్మూర్తేనే ఇదేంటే ఇట్లా అయినాడు? మొన్న నేగదటే చూశాం! రామ్మూర్తేనా కాంతం?'

ఈ మాటలు విన్న రామ్మూర్తికి కదారి కనిపించలా! – గుడ్లనీళ్లు కుక్కుకుంటోన్న కాంతమ్మ దయాలోకనాలతో, తన బ్రతుకనే అక్షయపాత్ర నిండినట్లనిపించింది! ఎదురుగాలికి నడిచే పడవలా కదిలాడు రామ్మూర్తి! కాంతమ్మ వాకిట్లోకి వచ్చింది. ఆతను పోతున్నాడు. కాంతమ్మా దూరంగా వెంబడించింది నీడ వెంటకాంతిలాగా!–దారివెంట ఎవరో వస్తో పోతో వున్నా, వీరిద్దరూ వీరిద్దరుగా పోతున్నారని ఎవరెందుకనుకుంటారు?–వెళ్తున్నారు. ఊరుదాటి – బయలుదాటి వెళ్తున్నారు. రామ్మూర్తి వెనుదిరిగి చూడనూ లేదు! కాంతమ్మ పలకరించనూ లేదు. మామిడి తోపులోకి వెళ్లి, దారిపక్కనే ఉన్న గున్నమామిడి గుబురుకింద ఆగి చంకనున్న జోలె తీసి కొమ్మకు తగిలించాడు. కాంతమ్మ గూడా పదడుగులు ఎడంగా వచ్చి! 'ఇక ఇక్కడ పాటలేదా?' అన్నది నవ్వు కాని నవ్వుతో!–

'పాట! బిచ్చగాళ్లకేం పాటలొస్తై'–

"ప్రతిఇంటావున్న పచ్చనిచెట్టు మీదా దిగి, ఏడాది కొకసారైనా కోకిల పాడకమానదు. అదొక కమ్మని కంఠమనీ, అదొక పాట అనీ, అనుకుంటేవారూ, వినేవారూ ఎందరున్నారో! నీవు గడపగడపనా ఆగి కంచుకంఠంతో పాడిన పాటను చూసేవారూ, వినేవారూ, ఎందరుంటారో!! బావా! ఆకాశాన తిరిగే పక్షిని నేను, నీ వలలో చిక్కి నీ గూటిలోకి చేరానోయి!"

"కాంతమ్మగారూ పిచ్చిబైరాగి వాణ్ణి నేను!—మన ముందుగా నాలిగాపోయే దారే, గొంతుచీల్చుకుని లోకలోకాలకు కేకలు వేస్తుంది! అన్యాయం. అక్రమం అని; మీరంగయ్యతాతగారు నాకూతాతే! జాలి గుండెల దొడ్డరైతు!—బతికా–మీ మేడ నీడ వారిపూరింటిమీద పడుతోంటే. ఆ చలవలో తలెత్తుకుబతికా... ఇంటికిపోయి నేనేంచేస్తా? అక్కడ బతుకులేకనే ఇక్కడకు వస్తిని!... మా అమ్మవుంది! సూర్యచంద్రాదులులోపలికి తొంగి చూసే మా యిల్లూ–మా అమ్మా కళ్ళల్లోకి వస్తున్నారు!"

ఈ మాటలు వింటోన్న కాంతమ్మకు ముందువెనక తేమీతోచటంలేదు. ఎవరన్నా చూస్తారన్న ఇంగితమూ లేదు! చెట్టు కిందపచ్చని చిక్కని తివాసీ పరచినట్టున్నది! వీరికోసం వేసిఉంచిన చిన్న ఇల్లువలె ఉన్నది చెట్టు; మామిడితోరణంక్రింద బొమ్మలానుంచుని రెండుచేతులూ ఎత్తి కొమ్మల్ని పట్టుకుని ఊపుతూ మాట్లాడుతోన్న కాంతమ్మ కాంతిసీమవలెనూ, రామ్మూర్తి తపస్సులో కరిగి ప్రత్యక్షమైన వనదేవతవలెనూ ఉంది – కాంతమ్మ రాచబిడ్డలానూ లేదు. కాపుకన్యలానూ లేదు. అదోలావుంది! ఎర్రపావడామీద పచ్చవోణీ వేసుకునుంది. తల దువ్వుకోక వేలుముడివేసుకునుంది, ఆదారే వెళ్ళేవాళ్ళకు వెనుకగా అవుపడే ఆమె పట్టుజీనుకట్టిన గజ్జలగుర్రంవలెనూ, ఎదురుగా కూర్చున్న రామ్మూర్తికి ఆమె పరువంమీదవున్న విరిదోటవలెనూ ఉంది.!...ఏమో గడియకో మాటగా నూరు మాటలు ఇముడ్చుకున్న ఒక మాట మాటగా పలకరించుకుంటూ బ్రతుకుబరువులు దింపుకుంటున్నారు!–

కొండకన్నెర్ర బడ్డది! ఎరుపులుమాడి పొగచూరినట్లునల్లబడ్డది. రేగడివరి మళ్ళలా కొండకోన! అంతలో ముత్యాలుకురిసినై

ఒకటిరెండుగా; పోతోన్న స్వాతిలక్ష్మి కొటుక కనుకొసలనుండి!—

కాంతమ్మ ఇంట్లో లేదనీ—ఎవరివెంట్లో లేచిపోయిందనీ ఊళ్ళోవాన!

'ఇందాక ఒక బిచ్చగాడు ముందూ ఈమె వెనగ్గాపోవటంచూశామ'ని ఒకరూ, ఇంకోరూ, తలకోకమాటగా తయారైనారు! తండ్రీ, తాతా లాంతర్లు వేసుకుని వెతకటానికి బైల్దేరారు చిమ్మచీకట్లో! మళ్ళా జల్లుపడుతోంది. ఒక్కొక్క మెరుపూ మెరుస్తోంటే వీళ్ళ చేతుల్లో దీపాలు ఆరిపోయి మళ్ళా వెలిగినట్టయ్యేవి! 'తొలకరిలో మెరిసే మెరుపులు ఇప్పుడు మెరుస్తున్నై. ఈ యేటికిదే తొలకరేమో! అనుకుంటూ గాలికి ఆరిపోయే లైట్లు వెలిగించుకుంటూ, అడగనిసలహాలిచ్చినట్టు మెరిసే మెరుపుల సహాయంతో గున్నమామిడి దారిలోకివచ్చారు. ఎవరో మనుషులు తడిసి ముద్దై, మామిడికొయ్యవలెనే ఒకరిలో ఒకరై ఒక్కరుగాఉన్నారు ఇద్దరు! దీపం పెద్దది చేసి మొహాలు చూశారు! మళ్లా ఒక్కదూకుడు మెరుపు మెరిసింది. మనుషులు స్పష్టంగా అవుపించినా ఫలానా అని గుర్తుబట్టనిచ్చిందిగాదు! కళ్ళల్లో సహజంగావున్న వెలుతురుకళ్ళే ఒక్క నిమిషం ఆరిపోయింది! మళ్ళా చూశారు. 'కాంతం?' అన్నాడు తాత! రామయ్య ఒక్కగంతుగా ఎగిరి కాంతమ్మ తడిసిన జుట్టుబట్టుకు లాగి దూరంగావిసిరాడు! చేతులోవున్న వెదురు కర్రతో రామ్మూర్తిని నాలుగు బలమైనదెబ్బలు కొట్టాడు రంగయ్య రొజుకుంటూ! 'వెధవా మోసపువెధవయ్యా ఇందుకోసం నా కొంపలో చేరావా!' అంటూను!—

రామ్మూర్తీ కాంతమ్మలకళ్ల వెంటే నీరు కారుతోందో, శరీరమంతా—మనసంతా నీరుగా కారుతోందో! ఏది స్వాతివానో! ఏది విశాఖవిసురో!!—

శూలాలవంటి మాటలన్నాడు తండ్రి కాంతమ్మని మంటతో! కసికొద్దీ మీదికురికి మరో రెండు లెంపకాయలుపెట్టి కొండ్రించి నేలమీద రామ్మూర్తికాళ్ల ముందు ఉమ్మివేశాడు రామయ్య!

ఎంతో రాత్రయింది— ఎంతకూ కాంతమ్మ ఇంటికి రానంటేరానన్నది. 'రామ్మూర్తిని కొట్టేకంటే నామెడకాయి కొయ్యమంది—!

రామ్మూర్తి నేలమీదపడి మట్టి కొట్టుకున్నాడు—

తాత బ్రతిమిలాడటం, తండ్రి తిట్టటమూనూ. బలవంతాన లాక్కుపోయ్యారు ఇంటికి కాంతమ్మను.

## 2

సిమెంటుగోడకు వెల్లవేయటం మొదలెట్టినట్టు తూర్పు తెలవారింది!

'లేడికి లేచిందేపయనమన్నట్టుగా పని లేనివాళ్లకీ వున్నవాళ్లకీకూడా పరాయివాళ్ల కలలతో కబుర్లతో ఎంతెంతకాలమో ఎన్నెన్ని జీవితాలో కరిగిపోతోంటాయి!—ఫలానారామయ్యకాపుగారి అమ్మాయినిన్న ఇల్లాగుటమ్మా! అని ఒకముక్క - రంగయ్యగారింట్లో అట్టే పెట్టుకున్న కోడె వాడేటగా! అని ఒకమూతి, తెగతిరిగిపోయినై! ఎన్ని చెవులో వంగిపోయినయ్! ......రోజులు ఇట్టె తిరిగిపోతున్నయ్!—

కాంతమ్మను చూస్తే తండ్రికి కోపమూ, ఏడుపూ వస్తున్నై-పిల్ల పిల్లగాదు పాలమీగడ! కృశించి నశించిపోతోంది! వైద్యుడికి చూపించారు! 'వేడి - నిక్కాక' అంటూ షడ్గుణం పొట్లాలు కట్టిచ్చాడు!...... సోదిదాన్ని పిల్చారు. కొంచెందగ్గరగా కాంతమ్మను కూచోబెట్టి సూరమ్మవచ్చి గద్దెముందుకూచుని మొక్కింది!—

"ఓయ్ఓయ్బాలా, నా ప్రేమమాలా!
నేను నీకంటిలో పాపనే!
నీ అడుగులో జాడనే!
నీ మనసులో వెరసినే!
నేను మామిడిచెట్టుదేముడినే!
నన్ను మరిచిపోయావే!
నిన్ను విడిచిపోలేనే!
గాలిలోకలిసి తిరుగుతున్నానే!
నేను మావిడిగున్నదేముణ్ణో!!"

అంటూ సోది ఎరికెలది ఏకతారతో గొంతు కలిపి తన్మయత్వంతో పాటగా చెబుతోంటే వినేవాళ్లకళ్లే చెమ్మగిల్లి చెంపలమీదిగా జారినై!—కాంతమ్మ ఊపిరిలేని ఊపిరితో ఆపుకోలేని ఏడుపుతో విని, విని, చెదరి, విరిగి కాలి నుసి అయిపోయ్యే భావాల తీవ్రతలో ఆపి పట్టుకుని విన్నది! చెప్పేప్పుడు సోదదాన్ని - వెంటనే బిడ్డనూ చూస్తూ సూరమ్మ అమాయకపు ఆవులా ఘోషించింది! పాపం! కొన్ని రాతిగుండెల్లో సైతం జాలి ఉంటుంది గామాలు. ఎప్పుడూ కంట తడిపెట్టని వీరమ్మ కనుకొలుకులలోంచి వల్లటినీటి బొట్లు ఉరలిపడ్డై! 'రామ్మూర్తి పోయాట్ట! ఎంత కలుపుగోలుపిల్లాడూ! ఎంత మంచివాడూ! 'అంటూ పమిటతో కళ్లద్దుకుంటూ ఇంట్లోకి అడుగుతీసి అడుగు వెయ్యలేక వెళ్లటంచూసి సైనపోయే పశువులే ఆగి ఏడ్చినై!

'నేను నిష్కారణంగా చావమోదాను. ఈడూ జోడూ ఎంతో పొంకంగా వున్నై! అప్పటికప్పుడు పొంగిన ఆవేశకావేశాలకు లొంగిపోయాం! పాపం! ఎటు లేచిపోయాడో! చచ్చిపోయినాడంటే నేను నమ్మను. ఈ సోదివాళ్ల మాటలకేం లెద్దూ! వాళ్లేదో చెబుతారు—మీరేదో వింటారు! అసలేదోవుంటుంది! పాపం. దొంగా, తోడుమోతూ మటుకొక్కడు.' అంటూ వీరమ్మను ఓదార్చాడు రంగయ్య!

పల్లెటూళ్లో ప్రతిదీవిడ్డూరమే. ఇదొక గాథగా రామ్మూర్తిని ఎరిగినవాళ్లూ, ఎర

ఆంధ్రపత్రిక

'విజయ' సంవత్సరాదిసంచిక.

తెలుగు సంవత్సరాదినాటికి, (16-3-1953) ఆంధ్ర పత్రిక సంవత్సరాది సంచికను ప్రచురించ సున్నాము.

వ్యాస రచయితలు, చిత్రకారులును, తమ వ్యాసములను చిత్రములను, ఫిబ్రవరి 15 వ తారీఖులోపల మా కార్యాలయమున కందునట్లంపి, మా కృషికి తోడ్పడ వేడుచున్నాము.

సంపాదకుడు.

# ★ వెన్నెల మబ్బులు ★

గనివాళ్లూ సానుభూతి సంతాపాలతో రోజులు వెనక్కు నెట్టేశారు.

మందలింపులూ, దూపులూ కాంతమ్మ కుంచంచుట్టూ తిరిగినై. రామయ్య పెద్ద కాపు. కోపదారి అని ఎక్కువగా ఎవరూ రారు;

మబ్బూ లేదు - మాయా లేదు! ఉత్తరపు గాలి ఒత్తుతూనే వుంది. ఎప్పుడు తూరుపు తిరిగిందో చెప్పేదు దొప్పేడు మబ్బు ముక్కల్లో విశాఖ విచ్చేసింది. పోయిన పంటపోయినా ఉన్నదైనా చేతికి రాకుండా పోయేట్టున్నది. జొన్న కుంకుకారి వరిగింజ రాలిపోతుంది! కాని అనుకున్నంత విసురు లేదు. పండిన బొందుపంటనైనా ఇంట చేర్చుకుందుకు రంగయ్యకు తల ప్రాణం తోకకు దిగింది. రామ్మూర్తి కళ్లల్లో కట్టేవాడు. విత్తనాలు మళ్లీ వ్యవసాయ మౌంది!...ఎండ అప్పుడే ఫెళ్లుమంటుందేం? పుష్యమాసానికి పూసంత వేసంగిట! మబ్బులైనా ఇక లేవు. సంక్రాంతికి ఏమో!

సూరమ్మ, పుట్టపుట్టకూ, చెట్టుచెట్టుకూ మొక్కుకుంది! పేరంటాళ్లకు పెట్టింది: ముడుపులు కట్టింది, - వేపపూలూ, మామిడి వగరు పిందెల్తో ఉగాది వచ్చింది. కొత్త పంచాంగం పేరుఫలాలు చూపించుకున్నారు. ఈయేడు కొత్త పంటకలిసివస్తే ......పంచాంగాల్లో బాగానే వుంటుందంటున్నారు! కాంతమ్మ రోజురోజు దిగజారి పోతున్నది. ఈమె కాంతమ్మ అని తెల్సుకోవాలంటే దీపాలలాంటి ఆ కళ్లే గుర్తు!-ఈరోగమని ఏ వైద్యుడూ చెప్పడు! పిల్లపాలిపోతోంది!!...

దుబ్బులాంటి మబ్బులుపట్టి మృగశిర భిన్నించింది. వ్యవసాయం ఏరువాక సాగింది. ముసలితనం. ఇంట్లో కూర్చుని పనులు పురమాయిస్తే పాలేళ్లు సరిగ్గా చేయకా, వెంటతిరిగి చేయించుకుంటానికి ఓపికలేకా రంగయ్యకు పానకురిసినప్పుడల్లా, ఆరక కట్టినప్పుడల్లా రామ్మూర్తి ఎద్దలో మెదుల్తున్నాడు, ఇంట్లోనే వుండి ఇంటివాడుగా నాలుగుపనులూ దిద్దుకు పొయ్యే కుర్రాడిని వదులుకుంటిని కాలం అయ్యాగూడా చేసుకోలేనివాడికి దుఃఖాలమే. అని దిగాజెర్లు బడ్డాడు రంగయ్య-పునాసా, వరీ, మెట్టపైరులూ చక్కగా పండినై చేసుకున్నవాడికి చేసుకున్నంతలో! సంక్రాంతికి జొన్నకంకులు భద్రాచల రాములవారి గుడిమంటపంలో కట్టి, అమ్మాయి మొక్కుబళ్లు తీర్చుకురావాలి.

బండికట్టారు. ఒకమజిలీ పగటిప్రయాణమైంది. రాత్రి భోం చేసి మళ్లీ బండి సాగించారు. ఎడ్ల మెళ్లో మువ్వలు గంటలు పెండ్లిసందడి చేస్తున్నాయి, దట్టమైన అడివి దాటాలి ఆరేయి. మర్నాడు మధ్యాహ్నానికి గోదారిగట్టుకు చేరతారు. ఈయేడు చిత్తకార్తెనుండి చివరకు పెద్దవానలు లేవు. ఎండచేతో ఎండలు మండిపోతున్నై!! ఏటిపాయ సన్నగావుండి బండ్లుదాటుతయ్ రేవులో. అడివిలో కాసే వెన్నెల వీరియాత్రకు ఏమీ సహాయకారిగా లేదు. బండి చరచర సాగిపోతోంది.

ఎదురుగా దూరంగా ఎక్కడో మనుషుల అలికి అయినట్టయింది. అంతలో నలుగురు మనుషులు కర్రలతో వచ్చి, 'ఏయ్! బండాప' మన్నారు. కోడెలు ఆగమనగానే ఆగవు. ఆ వచ్చినవాళ్లు నాలుక్కర్రలూ ఎత్తి బలంగా బండి నొగలమీద బాదారు. కోడెలు బెదిరి బండి కిందపారేసినయ్! రామయ్య బండిలోంచి దూకుతూనే 'ఎవ్రావాళ్ళు' అంటూ బాణాకర్ర లాగాడు. సూరమ్మ బండిలోంచి దిగి రామయ్యకు అడ్డంవచ్చి, ఆగమని ప్రతిమాలింది. నల్లగా కంబళ్ళుకప్పుకుని కారుమబ్బులలాగా వున్న ఆ నలుగురూ. బండి వెనక్కు వచ్చి, 'ఏంరా, మా అరుస్తున్నావ్' అంటూ ఒకడు పీక పుచ్చుకున్నాడు! సూరమ్మ వాళ్ల కాళ్ళ్మ గడ్డాలూ పట్టుకుని, "మా నాయనలుగా, మా తండ్రులుగా! మా జోలికి రాకండి నాయనా. ఆయన వతి అమాయకుడు. లేవలేనిపిల్ల బండిలో వుంది. దేముడికి మొక్కు చెల్లించుకుందుకు పోతున్నాం." అంటూ ప్రాధేయపడ్డది. 'దేముడు కావాలిసినోళ్లకి పొగరెందుకు?' అని ఒకడూ; 'ముందు మా కట్నం చెల్లించాలి! తర్వాత దేముడికానుక!' అని ఒకడూ;—'పాపం! వీడు పిచ్చోడురా. ఆ ఆడమణిసిని చూసైనా వదలండిరా. పోదాం' అని ఒకరూ. వరసగా అంటూనే వున్నారు. రామయ్య పీకమాత్రం పట్టు

టెలిగ్రాం: PARIVARTAN

## రు. 67,500

రిజిస్టర్డు నెం. 5025

## అన్ని సరియైన 15 బహుమతులకు పంచిపెట్టబడును

అన్ని బహుమతులు గ్యారంటీ చేయబడినవి

| | | |
|---|---|---|
| అంతా సరిగానున్న ప్రతి ఆన్సరుకు | రు. | 4500 లు |
| మొదటి రెండు వరసలు సరిగానున్న ప్రతి ఆన్సరుకు | రు. | 1400 లు |
| మొదటి ఒకవరస సరిగానున్న ప్రతి ఆన్సరుకు | రు. | 125 లు |
| a, b or a, c సరిగానున్న ప్రతి ఆన్సరుకు | రు. | 20 లు |

| | | | |
|---|---|---|---|
| a | b | | |
| c | | | |
| | | | |
| | | | |

ఇచ్చుట చూపిన చదరంలో 8 నుండి 23 వరకు అంకెలు వాడి నిలువుగగాని, అడ్డముగగాని, అయిమూలలుగాగాని ఏటు కూడినను మొత్తం 62 వచ్చునట్లు చేయవలెను. ఒకసంఖ్య ఒకసారే వాడవలెను.

ఆఖరు పోస్టింగు తేది 17-2-53. ఫలితము 28-2-53

ప్రవేశరుసుము: ఒక ఎంట్రీకి రు. 1/-;

4 ఎంట్రీలుకు రు. 3/-లు, 8 ఎంట్రీల ప్రతిసెట్టుకు రు. 5/-రూల్సు: పై రేటువంతున రుసుముతో సాదాకాగితం మీద ఎన్ని ఎంట్రీలైనను పంపవచ్చును. రుసుము మనియార్డరు ద్వారాగాని పోస్టల్ ఆర్డరు ద్వారాగాని, బ్యాంకుడ్రాఫ్టు ద్వారాగాని పంపవలెను. ఎంట్రీలు రిజిస్టరు కవరులో పంపితే మంచిది. ఢిల్లీలో ఒక పెద్ద బ్యాంకులో డిపాజిటు చేసిన సీల్డుసొల్యూషనుతో, లేక దానివరుసలతో సరిపోలియుండు సొల్యూషను లేక వరుసలు మాత్రమే సరియైనవిగా ఎంచబడును. సొల్యూషనులో ఇంగ్లీషు అంకెలు మాత్రమే వాడండి. పై బహుమతి మొత్తము రు. 67,500/-లు మాకు చేరిన అంతా సరైన సొల్యూషనుల సంఖ్యను బట్టి మారును, కాని గ్యారంటి చేయబడిన బహుమతులు మారవు. ఫలితములకుగాను ఎంట్రీలతో స్వంత అడ్రసు వ్రాసి బిళ్ళ అంటించిన కవరు పంపవలెను. మేనేజరు తీర్పు ఖాయముగాను లా ప్రకారము బద్ధమైనదిగాను వుండును. మీ ఎంట్రీలు రుసుములు దిగువ అడ్రెసుకు పంపండి.

గతపోటీ ఫలితం

| | | | |
|---|---|---|---|
| 10 | 22 | 15 | 19 |
| 12 | 24 | 13 | 17 |
| 21 | 11 | 18 | 16 |
| 23 | 9 | 20 | 14 |


మొత్తం 66

**Maya Distributors (43) Regd, Ch. Chowk. Post Box 73A. Delhi.**

తున్న తను వదల్లేదు. 'షరీవ్ నీవు సంసారివి గామాలు తలతిక్క పనికిరాదు తెలుసా! నీ బాణాకర్ర నీ పొలిమేరల్లోనే దాచుకు బైటికిరా. లేకపోతే అదే నీమీద తిరగబడ తది' అనేప్పటికే తక్కినముగ్గురూ పెళ పెళానవ్వారు. ఆ చెట్లల్లోకి ఎయిపోయి నారో పోయారు వాళ్లు. పాలేరు వెంకన్న కిందపడ్డ పలుపులూ చిడతలూ ఘగేసికో జెల మెడ దువ్వుతూ బండికట్టాడు.

సాగిందిదారి...అడివిలోంచీ-రాత్రిలో నుంచీ బైటపడ్డారు. కాంతమ్మకు కాఫీ అలవాటుంది. ఓ కోయపల్లెదరిన బండి దింపుకుని వాళ్లని కాసిని పాలడిగితే వాళ్లు సారపప్పూ, తేనే, పాలూ, ఇచ్చారు. ఇంతచక్కని దాతృత్వాన్ని వీళ్లిదివరలో



మీ అన్నివంటలకు డాల్డా వనస్పతి సర్వోత్తమమైనదనుటకు కారణములు




ఇంగ్లీషులో క్రొత్తటి డాల్డా వంట పుస్తకము.
ఒక రూపాయి. 8 అణాల తపాలాఖర్చులు వేరే.
ది డాల్డా అడ్వైసరీ సర్వీస్ పోస్ట్ బాక్స్ నంబరు 353, బొంబాయి 1

ఈ విధముగా డాల్డాతో నిమ్‌కీని తయారుచేయండి
...ఎల్లప్పుడు మిక్కిలి ఇష్టమైనదిగా నుండును!

రెండు టీ కప్పులంత మైదాపిండిని జల్లించి ఉప్పు మరియు అర స్పూనంత మిరియపు పొడిని కలుపండి. తరువాత అర టీ కప్పంత డాల్డాను రుద్ది మెత్తని పిండిముద్దగా జేయండి. తరువాత దానినుండి చిన్నచిన్న ఖండములను జేసి రెండు అంగుళములు గుండ్రముగా నుండేటట్లు వాటిని ఒత్తండి. మధ్య భాగమును ఫోర్క్‌తో గ్రుచ్చి కొద్దిగా గోధుమవర్ణము వచ్చేదాకా ఒక మూకుడు లోనున్న వేడి డాల్డాలో వేపండి.




డాల్డా
అందరికి వేరువేరు సైజుల టిన్నులలో

HVM. 187-X52 TL

# ★ వెన్నెల మబ్బులు ★

విచారేగు, కనాలేదు. మురిసిపోయారు. కాఫీత్రాగారు. పాలేరు చద్దన్నం తిన్నాడు.

బండికట్టారు మళ్లా. గంట ఇన్నికోసు లంటే అన్ని కోసులుగా పరుగులు తీస్తున్నయ్ కోడెలు!... ఏటిగట్టుకు చేరారు. బండి రేవులోకి దిగింది. రామయ్య బట్టలు ఎగగట్టి, బాణాకర్ర నీటిలో పోటు వేసుకుంటూ బండి వెనకాలే వస్తున్నాడు. నడి యేటిలోకిపోయే సరికి బండిలోకి నీళ్ళు వచ్చి బండి తేలింది. కోడెలు ఈదుతూనే లాగుతున్నై. బండిలోవున్న కాంతమ్మ, తల్లీ, బట్టలు తడిసి, తేలకండ్లు వేసి, 'భద్రాచలం రాములవారూ, రక్షించయ్యా! గోదారితల్లీ కాపాడమ్మ పసుపూకుంకం ఇచ్చుకుంటాం' అంటూ దండాలూ దస్కాలూ పెడుతూ హడలిపోతున్నారు. రామయ్యబండి వెనకపట్టె నానుకున్నాడు. కాలానటంలేదు అతనికీ; ఏటిలో తిరుగుతూ బళ్ళుదాటవేసే వాళ్ళు పిలవకుండానే వచ్చి బండి పట్టుకుని 'ఎమిస్తారు ఒడ్డుకుచేరిస్తే' అన్నారు' నలుగురికీ నాలు గర్ధలిచ్చే ఏర్పాటు చేసుకున్నారు. రాళ్ళు తగలకుండా ఉండేదీ, మెరకదీ అయిన దారికితిప్పి ఏదో కష్టంచేస్తున్నట్టు బండి పట్టుకున్నారు. ఈవలిగట్టుకుచేరింది బండి. తమకురావలసినడబ్బు తీసుకుని, 'అయ్యా మీ దయ' అని వెంటపడ్డారు. రామయ్య పిల్లికి బిచ్చంపెట్టటం ఒప్పుకోనిమనిషి! ససేమిరా. అన్నాడు—పాపం 'వరదల్లో పోయేవాళ్లని బైటపడేసిన వాళ్ళాయిరి! అంటూ చెంగునున్న పావలా కానూ గిరవాటు పెట్టింది కాంతమ్మ! దాన్ని అందుకుని ఆ అమ్మాయినికళ్ళారా చూస్తూ 'ఎంత బుద్ధిగలపిల్లరా! పాపం ఖాయిలాపడ్డది గామాలు'! అంటూ దండాలు పెడ్తూ వెనక్కు తగ్గారు.

బండి ఊళ్లోకి వెళ్లింది. ఓచెట్టు కింద బండి ఆపు చేసుకుని, బండి కిందపొయ్యిపెట్టారు. పొద్దుబాగా ఎత్తి కొచ్చింది. ఏటికెళ్లి స్నానాలూ దానాలూ చేసుకుని గోదారికి పసుపూకుంకం పూలూ పళ్లూ ఇచ్చుకున్నారు. దేముడి గుడికివెళ్ళి ఫలహారంచేసి బసకువచ్చి వంట చేసుకుభోంచేశారు. మొక్కుబళ్లు రేపు అనుకున్నారు. గోదావరిగట్టంటా, గుడి కెళ్లే దారిపొడుగునా ధర్మభక్తులు గుడ్డలు పరుచుకునీ, భజనలతోనూ, ముష్టి చిప్పలతోనూ— 'అయ్యా ధర్మం. అమ్మధర్మతల్లులు; ధర్మంబాబూ' అని పాటాడుతోంటే, రామయ్యకసిరించుకొంటూంటే, కాంతమ్మ, తల్లీ తలోకానీ పైసా, వేసుకుంటూవచ్చారు. దీపపుసెమ్మా సెమిలిపురికట్టలూ, చిడతలూ, తంబూరాలతో నల్గురుభక్తుల జట్టొకటి వీరివెంట పడ్డారు. రామయ్య నిదానించిచూశాడు. 'వరేవ్! దొంగభక్తులురా మీరు. పొద్దున లంగోటీలుకట్టి ఏరుదాటించటానికి వచ్చి, ఈ పూట పంగనామాలూ, పూసల పేర్లూ వేసుకుని అడుక్కు తింటానికి వచ్చారా! ఛీ. మీకు ఎర్రనిఏగాణీ ఇవ్వంపొండి!' అని దులపరించుకున్నాడు. 'పాపం! వాళ్లెవళ్లో వీళ్లెవరో. ఒకడబ్బు పారేస్తే వాళ్లేపోతారు మనకెందుకిదంతా!' అంటూ కానీతీసి వాళ్ల దీపపుప్రమిదలో వేయబోయింది సూరమ్మ. 'వీలులేదంటే లేద'నిపట్టుపట్టాడు




S. 201-50 TL

రామయ్య. భజనపరులు వీరిని వలదలా. వీరి వెంటే బసకువచ్చారు. బండికావిలి వెంకన్న నిద్రపోతున్నాడు.

"నిజము కల్లౌతాది
కల్ల నిజమౌతాది.
నిజము నిలకడమీద-
తెలియాలి బ్రహ్మయ్య
శివగోవింద గోవిందా!
హరిగోవింద గోవిందా!—"

ఈ తత్వం పాడుతూ, అడుగు వేసుకుంటూ భజన సాగించారు.

'ముండి వెధవలు భక్తులుట!' అని దుత్తమసంగా అరిచాడు రామయ్య.

భజనపరులలో ఒకడు 'ఆగండిరా! మా నిజమైన భక్తుడు వచ్చాడు నేటికి భద్రాచలం!......ఏమయ్యో; నీ పెళ రోమా గొప్పాడివేగాని - నీ పెట్టా ఇయ్య కుండా కదుల్తావో చూస్తాంగా!! హరిలో రంగా హరి' అంటూ గుడ్లెర్రజేసి, తాళం, రాగం మార్చి, 'అడుగూ దాటేకదలా నియనూ, ఓరామయ్యా' అంటూ గల్లున మోగారు!......

ఆకాశాన జాజురంగు పులిమిపోయినా రెవరో! కన్నెర్రబడ్డా, మిన్నెర్రబడ్డా ఊరికే పోదంటారు పెద్దలు. చినుకులు రాలు తయ్యేమో! మబ్బులు కడుతున్నై. సంకురేత్రికి ఏటా ఇట్లాగే పొదుగుకుంటై మబ్బులు! వానా లేదు; వల్లంకీ లేదు. ఈ యేడల్లా కురిసినై గనకనా, ఇప్పుడు కురవటానికి!—ఏమో! కురిస్తే. జొన్న కొటుక కంకేస్తుంది. అంటూ ఈ సందడి మధ్యనే వ్యవసాయాన్ని పలకరించుకున్నారు కలవరింతగా. బాగా పొద్దు కూకింది. గాలికెగిరిన దూది పింజలలాగా కొండంతటా చెదురుకున్న తెల్ల తెల్లని మబ్బులలో అవతారమెత్తుతోన్న సంక్రాంతి లక్ష్మిలా చందమామ పొడిచింది! భజన జరుగుతూనే వుంది - రామయ్యకు చిరాకు ఎక్కువై, బండిలోంచి బాణాకర్ర లాగి ఖణీలున నేల మీద కొట్టి కేకలు పెట్టాడు. నెమరు వేసుకుంటూ పండుకున్న గిత్తలు బెదిరి తాళ్ళు తెంపుకు గంతులు వేసినై వెంకన్న కో డైలో కదిలాడు.

'ఇదేం ముండి పట్టబ్బాయ్; నే నెక్కడా మూళ్ళేదు!' అంది సూరమ్మ.

'బుద్ధీ గిద్ధీ లేదు వీళ్లకు. కర్ర తిరగేస్తా ఏమైనా సరే!' అంటూ రామయ్య కర్ర ఎత్తాడు'.

'అమ్మో, గాయిన్నర్తే!' అంటూ వాళ్ళల్లో ఒకనికేసి వెర్రిగా చూసింది కాంతమ్మ.

'ఏమండీ. పిల ఏంటో అంటుం దెవిటి?..

భాష, వ్యాకరణం, సాహిత్యం యిత్యాది అంశాలపై పరిశోధనలు చేసి బిరుదులు పొందిన పండితుడొకడు ఒకానొక సందర్భంలో ఒక పల్లెటూరికి వెళ్లి, 'బండి రాలు' అర సున్నాలు వదలకుండా, యింతింత లావు సమాసాలు దొర్లిస్తూ నురుసులు కక్కుతూ మూడున్నర గంటల సేపు వుపన్యసించాడు. ఇంతసేపూ తన వుపన్యాసాన్ని ప్రశాంతంగా విన్న సభాసదుల నుద్దేశించి "మీలో ఎవరికైనా ఏమైనా ప్రశ్నలు అడగాలనిపిస్తే అడగండి: సమాధానాలు చెప్తా" నన్నాడు.

సభాసదుల్లో ఒక్కడికే ప్రశ్న వేయాలని బుద్ధి పుట్టింది. అతడొక్కడే ప్రశ్న వేశాడు-"ఇంతసేపూ తమరు ఏ భాష మాట్లాడారో శెలవిస్తారా?" అని.

దేవుడు వంటిమీది కొచ్చాడేమో!... కొబ్బరికాయలు తేండి!' అన్నది సూరమ్మ ఆత్రంతో.

'నీ సెత్తిగాదూ! దేవుడూ లేదు - పూనకమూ లేదు. అదొక పిచ్చి బట్టుకు అదేడుస్తుంది!' అన్నాడు రామయ్య.

కాంతమ్మ బండిలోనుంచీ కిందకు దిగి, 'బావా' అంటూ పోయి భజనపరులలో ఒకడి చేయి పట్టుకుంది! భజన చల్లారింది. ఆ నల్గురూ నివ్వెరగా చూస్తున్నారు. రామయ్య అమాంతం కాంతమ్మ చెయ్యి పట్టుకు ఇవతలికి లాగి రెండు వేసి, 'ఇక్కడుండావు' అనిగొంతు చించుకున్నాడు.

'అట్లా అనకండి. ఏం పాపమొచ్చింది' అంటూ సూరమ్మ బిడ్డకు అడ్డం వచ్చింది.

'నేను పోలీసుల్ని పిల్చుకొస్తానుండండి! ఈ కథంతా ఏమిటో, వీళ్ళ ఈ సాకం ఏమిటో తేలుస్తాను!' అంటూ రంయి రంయిన ఊళ్ళోకి ఉరికాడు రామయ్య...

'బావా ఇట్లా వున్నావేం? బిచ్చగాడివి మళ్లే ఉన్నావేం?' అంది కాంతమ్మ మళ్లీ అతని చేయి అందుకుంటూ.

'బిచ్చగాళ్ళు ఇంకెట్లా వుంటారు! మీదే వూరు?'

'అల్లి పిల్లి'

'నీ పేరు కాంతం కదూ?'

'ఔను బావా!' అంటూ రెండు చేతులూ తీగెలలా అలిసి మెడకు చుట్టి ముఖంలోకి లోతులోతుగా చూసింది అనాయికంగా!

'ఎందుకి దంతా నా మెడకు ఉరి?' అంటూ చేతులు విప్పుకోబోతే, ఆమె వదలక 'నిన్ను గాదు బావా, కొట్టింది. నన్ను! నా ప్రాణం మీద కొట్టాడు. నీకు నూరేళ్ళు బావా! నీ మీద వాళ్ళ పుట్టింది.. ఉరితాడులో నన్నూ మన ఇద్దరి కంఠాలూ ఒక్కటిగా అదుముకుపోతే......'

తక్కిన భజనవాళ్ళు ఒకరి మొహం ఒకరు నూగమాటలుగా చూసుకున్నారు. సూరమ్మ రెండు చేతులతో గుండెల మీద బాదుకుంటూ బావురుమని 'రాముల వారూ! తండ్రీ! ఏం జేస్తావో నా బిడ్డని, రక్షించు తండ్రీ!' అని పలపలలాడింది. బండి కింద గడ్డి పరుచుకుని గొంగళీముసుకు బిగించి గుర్రులాగుతోన్న వెంకన్నకేమీ తెలియదు.

ఇద్దరు పోలీసులూ, రామయ్య అంతలో వచ్చారు; చిటపటలాడుతూ.

'వీడేనా!! ఏమిట్రా రామయ్య రీ— ఈనువ్వ సెప్పింతా?—ఆ అమ్మాయెవరు?' అన్నాడొక కానిస్టేబుల్ వచ్చి రావటంతోనే.

'మీరి అమ్మాయే నండీ'

'ఐతే పోండి. వెధవల్లారా!'

'పోక ఒక చోటే కదుల్తునిందుకుంటా బాబయ్యా!'

'పదండిరా!'

([illegible]-వ పేజీ చూడండి)

# ★ వెన్నెల మబ్బులు ★

(19-వ పేజీ తరువాయి)

'శ్రీమద్రమారమణ గోవిందోహరి !' అంటూనే దీపపుసెమ్మె ఎత్తారు.

'నీతో నేనూ !' అనుకుంటూ వాళ్లతో నడిచింది కాంతమ్మ.

'చూశారా?' అన్నాడు పోలీసుల్తో రామయ్య.

'ఏయ్ అమ్మాయ్! నీకేమన్నా పిచ్చెత్తిందా? బిచ్చపు వెధవల్తో పోతావేం! తిన్నగా ఉంటావా? ఖైదుకు తీసుకెళ్ళమన్నావా?'

'దేశంలో అంతా ఎట్లా ఐతే నాకూ అట్లాగే'

'అంటే???'...

'అంటే ఏమీ లేదు ... ఇతనూ నేనూ పెళ్లాడాం. మా నాయన కిష్టం లేక వెళగొట్టాడు. ఏణ్ణార్థమో, ఎంతో అయింది..'

'ఏమిటయ్యా ఈ గొడవంతా ?'

'గొడవా లేదు గొబ్బీ లేదు. విరిచికట్టి తంతా, వాణ్ణీ, దాన్నీనూ.'

'ఎవరయ్యా మీరు ?'

'రైతులం !'

'వాడో ?'

'నాకు తెలియదు–ఎవడో ముష్టికుంక!'

'మా నాయనకు తెలుసండీ. ఆయనా మా కులంవాడే.'

'మీ కిదంతా ఎందుకు? స్టేషన్‌కు తీసుకుపదండి వీణ్ణి!'

'మీ అమ్మాయీ రావాలి మరి !'

కాంతమ్మ, తండ్రీ, భజనవాళ్ళూ, పోలీసులూ స్టేషనుకు పోయారు. సబిన్‌స్పెక్టరుకు చెప్పారు జరిగిన కథంతా, పోలీసులూ, వీళ్లూనూ. 'ఏమిట్రా ఈ న్యూసెన్సు! ... వీళ్ళిద్దర్నీ ఆ కొట్లో పారెయ్యండి. రేప్పొద్దున మాట్లాడదాం. నాన్సెన్స్. సిల్లీ నాన్సెన్స్ !!!–' అన్నాడు సబ్ ఇన్‌స్పెక్టరు. రామయ్య గుండెల్లో దడపుట్టింది. 'మా అమ్మాయిని వదలండయ్యా !' అన్నాడు.

'నీ యిష్టమేనా ఏమిటి ?'

'మా పిల్ల జబ్బుపడి లేచిందయ్యా. చిత్తగించాలి'

'అయితే ఏమంటావ్ !'

'మీ దయ'

'ఎందుకయ్యా పోలీసులు ఊరికేవున్నారని అబద్ధాల తగూలు తీసుకొస్తారా? వాళ్ళూ వాళ్లూ ఇష్టపడి చేసుకుంటే నీకెందుకీ పిచ్చి !—

'బిచ్చగాడితో కలిసి బిచ్చమెత్తుకుంటూ తిరగమనండి నాకేం !'

'అదా ! ఐతే నీ యింట్లో పెట్టుకునే పోషించు! సరేవ్ నీ పేరేమిటో ?...ఆయన పూర్వకాలం వాడుగాని బుద్ధిగలిగి ఉండండి పోండి!' అంటూ కానిస్టేబిల్ని కేసి చూశాడు సబ్ ఇన్‌స్పెక్టరు...అంతా బయటికి వచ్చారు. రామయ్య మొహమ్మీద నెత్తురు బొట్టు లేదు. భజనవాళ్ల దీపపు సెమ్మె కొండెక్కగా చెట్టుకిందికి చేరారు అందరూ. బిడ్డను కావిలించుకుంది నూరమ్మ. గుసగుసలాడాడు రామయ్య నోరు విప్పకుండా ! కాంతమ్మ బండెక్కింది. రామ్మూర్తి 'వెళ్ళొస్తా' నంటూ జట్టులో కలిసి వెళ్లిపోయాడు. తల్లీ బిడ్డా బండిలో పడుకున్నారు. రామయ్య కోడెలకు మేత వేసి, తొట్లో కూచుని చుట్టకాలుస్తూ కునుకు తీశాడు.

ఆకాశమంతా హంసలు సభ తీర్చినట్టు మబ్బులు తోడిగింది. మంచు సన్నగా పడుతోంది. అంతలో తొలికోడి కూసింది. రామయ్య లేచాడు. గోదావరి స్నానాలకు వెళ్లేవాళ్లూ, తంబురాదాసులూ, సందడి మొదలైంది. వాకిళ్ళు అన్నీ రథాలతో గజాలతో, అశ్వాలతో, తీగల్తో, పూలతో, నాగుమయ్యలతో, పద్మవ్యూహాలతో, తీర్చిదిద్దారు పిండి ముగ్గులతో ముగ్గులు! గొబ్బితట్టి, బంతిపూలూ, దోసపుల్లా, రేగుపండ్లూ, చిక్కుడుకాయలూ వాటిమీద అలంకరించి వాటిని కొంటె పిల్లలు తొక్కకుండా చెరపకుండా తేప తేపకూ చూసుకుంటూ ఆడబిడ్డలు ఆనందపడుతోంటే కొత్తల్లుళ్ళు కులుకుతూ కొరచూపులు చూసుకున్నారు.

రామ్మూర్తి గంటకొట్టినట్టు వచ్చాడు. తెల్లగా తెల్లవారింది. నదికి స్నానాలకు వెళ్లారు అందరూ. వెంకన్న కోడెలా ఒకలోకం. రామ్మూర్తి ముందుగా దేవుడి దర్శనం చేయిస్తానని గుళ్లోకి తీసుకెళ్ళాడు. స్వామిని చక్కగా చూశారు. మొక్కుబళ్ళు తీర్చుకున్నారు. చుట్టూవున్న కోవెళ్లన్నీ చెప్పుకుంటూ చూపించాడు. స్వామి ఊరేగింపుకు వెళ్లేరాదు. వాహనం వెంట ఊరేగ్లా తిరిగి చూసి బసకు వచ్చారు. వంటా, భోజనాలూ అయినవ్. ఏదైనా రామ్మూర్తి చెప్పటం కాంతమ్మ ఊఁకొట్టటమే గాని, రామయ్యా నూరమ్మా, ఆఁ అనరు ! ఊఁ అనరు !! మొక్కులు చెల్లించుకున్న రాత్రి అక్కడ నిద్రచెయ్యరాదని, సాయంత్రం ఐదుగంటలకే బండికట్టి అస్తమయం అయ్యే సరికే ఏరు దాటారు. ఆ రాత్రి కిన్నెరసాని ఒడ్డున భోజనాలు చేసి, పెందలాడే బండి ఎడ్ల మెడలమీద పెట్టారు. రామ్మూర్తి తొట్లో కూచుని కోడెలను ఉరికిస్తోంటే ఘల్ ఘల్ ఘల్ ఘల్ మని మ్రోసే గంటల మువ్వమోతలకు కాంతమ్మకు కొత్తబలం, ఊపిరీ చేరుకుని తేరుకుంటున్నది! ఈ ఆనందంలో కష్టసుఖాలన్నీ గిర్రున తలలో పరుగులు తీసినై రామ్మూర్తికి. 'కథ చెబుతా ఊఁ కొడతారా ?' అన్నాడు ఎవరినో ? 'నేనూ కొడతా'నంది కాంతమ్మ. 'అనగా అనగా ఒక దిక్కులేనిపక్షి ఉన్నాడు. వాడు చెమటోంపి చెట్లు మొలిపిస్తే అవి నిప్పులు చెరిగినై !' అని ఆగాడు. 'కథ ఇట్లా చెబుతారా?–చక్కగా తెలిసేట్టు చెప్పాలిగాని!' అన్నది కాంతమ్మ. 'సరే. తర్వాత చెబుతానుండు. ఆయేడందరికీ కరువొచ్చింది. ఈ దరిద్రుడికీ కాటకమొచ్చింది !' మళ్లా ఆగాడు రామ్మూర్తి. 'దరిద్రుడికి కాటకమేమిటి ?' అంది కాంతమ్మ. 'నన్ను చెప్పనియ్యి. పుట్టినచోటికి వచ్చిపోయి చేరాడు! అమ్మ నన్నాచూద్దామని. అమ్మ లేదు' అంటూ మొహానగుడ్డ పెట్టుకు వెక్కివెక్కి ఏడ్చాడు! అదిచూసి కాంతమ్మకూ నూరమ్మకూ ఎదలు ద్రవించినై... 'మీ అమ్మేమిటి ? నీవు చెప్పేకథేమిటి ?' అన్నది కాంతమ్మ.

'నాకథే. మా అమ్మపోయింది. నీడకూడా కాలిపోయింది. ఇదంతా చూసి గుండె కుమిలిపోయింది. నా సముద్రమంత ఏడుపు జూసి జాలిపడ్డ పురుగు లేదు....దయాధర్మాలు దగ్ధమైపోయినై ప్రపంచంలో... తేనెతాగి దొప్పనుపారేయటం అలవాటు పడ్డ లోకంలో నా కష్టం ఎవరికి? తల

అమృతమువంటి

**అనంగ ప్రభాయాకుతి**

సుందరమైన యౌవ్వనానికి. ప్రకాశవంతమైన తేజస్సుకు ఉత్తమమైనది, ధాతువును గట్టిపరచి వృద్ధిచేయును బలహీనతచెందిన నరములకు శక్తినీ, పటుత్వమును చేకూర్చును సుఖమైన దాంపత్యజీవితమునకు ఉత్తరవాదము గలదంజీవి.

30 మాత్రలు రు. 10, 15 మాత్రలు రు. 5.

మదనమంజరి ఫార్మసీ


184, చైనాబజారు రోడ్డు, మద్రాసు.

బెజవాడ- శ్రీనివాస మెడికల్‌స్టోర్సు, పాతరోడ్డు

రాజమండ్రి శంకర్రదాస్ & కో. మెయిన్‌రోడ్డు

నెల్లూరు. ఆర్యన్ ఫార్మసీ-ట్రంకురోడు

ఇతర కేంద్రాల్లో ఏజెంట్లు కావాలి



దేహ సౌష్టవం.

26 వ మద్రాసు ఒలింపిక్ పోటీలలో దేహ సౌష్టవానికి మిస్టర్ మద్రాస్ బిరుదు పొందిన శ్రీ ఏ. జనార్దనరావు.

# ★ వెన్నెల మబ్బులు ★

చిల్లులు పడ్డది ఆలోచనతో! తినటం కోసమే అయితే బతకనక్కర్లేదు. బతకటం కోసం తినాలి న్యాయానికి అన్నం లేదు విన్నావా కాంతం? ఇట్లా నాలో చేసే సతమతమై, దొంగతనాలకుదిగా. కుతూహలమనిపించింది. పల్లెటూళ్లలో దొంగతనం కష్టం! లాభమూ తక్కువ! అటుబడి ఇటుబడి భద్రాచలం వేపు అడవుల్లోకి చేరుకున్నా. మరొకట్టా మొన్న రాత్రి అడవిలో మీ బండిని అడ్డంకొట్టింది నేనే! మీరని, మీ బండిఅనీ మాకు తెలీదు ఏటిలో బండిదాటించింది మామురాయే! మీ అమ్మానాన్నలగొంతులు ఆ రాత్రీ ఆ పగటావినీ, అదేబండని పోల్చుకపట్టాం నిన్ను మాత్రం కూలీపెబ్బులు ఇచ్చేప్పుడు చూశా గుర్తు పోల్చుకున్నా సాయంత్రం భజన జట్టుమాదేనని మాత్రం చివరకు నీవే తెల్సుకున్నావుగా? పాపం—మీ నాయన నేనని తెల్సుకోలేదుగాని, కూలీవేషం భజన వేషం గుర్తించాడు!' అని ఆగాడు

'ఇన్ని వేషాలు వెయ్యాలా పొట్టకోసం!' అన్నది కాంతమ్మ

'ఇన్నే కాదు ఇంకెన్నో వేసే వాళ్లున్నారు - చెబుతా విను దొరల మనకుంటూనే, దొరతనం అనిపించుకుంటూనే దోపిడీ చేసే పెద్దలను, వారి దొంగస్నేహితులను, వారి దొంగనౌకర్లను, దొంగలని అంటారా? నీ వేమంటావ్ చెప్పమందు?'—

'ఏమో నాకు తెలియదు!'

'తెలియదు ఎందుకు తెలుస్తుంది సాంప్రదాయం! పోనీలే, దాన్నట్లా వుంచుదాం! మేంచేసిన ప్రభుత్వం చెబుతా వినుమరి నాస్నేహితులలో రకరకాల దొంగతనాలు చేసే విధుబుచ్చారు.. ఇప్పుడు శాశ్వత ఆధారం దొరికిందిగదా అని బైటపడితే ఎంతోమంది చచ్చిఊరుకుంటారు!' అని ఓనిధంగా నవ్వాడు రామ్మూర్తి

'బాత్రిగా బొంతరేగి పోయ్యావు నిన్న రాతే అగపడము, పడిపాత్రిప అపిగచుదీపు పెద్దపెద్దబొట్లూ ఆనవాలేలేదు! ఏటినిగడప చెప్పేప్పుడుమటుకు, ఇన్ని రూపాలలో ఒక రూపం జ్ఞాపకపుచివళ్లలో చూపిందేమోనన్నట్టు కొంచెం అనిపించింది. రాత్రి భజనలలో వింటే, ఇన్నిగొంతుకల్లో ఒకగొంతు ఏదో దూరదూరాల మీరలలో విన్నదే వినిపించినట్టూ, తరిమి, చూసీ చూసీ, వినీ, వినీ నిశ్చయించుకు బైటపడ్డా, ఆపుకోలేక!' అన్నది కాంతమ్మ

'ఏవో ఇంతే! నమ్మేట్టుగా ఉండవు కొన్ని బతుకులనతలు!'

'నరేగాని, కూలీ, భజనా, బాగానే వుంచినుకో దొంగతనాలకెందుకు దిగావ్?'

'దొరికితే ఏమయ్యేవాడివి?'

'దొరికితే దొంగనయ్యేవాణ్ణి!.. అదోక సర్దాలే! ఈరాత్రి దారి కాపేసి, బండి నిలవెయ్యాలి అంటే- ఈరాత్రి బడితెల్రాజ చేసి నిల్వదోపిడీ చెయ్యాలి అంటే, వీరాధివీరులుగా ఉండదునా! ఓచీకటిలేదు - ఓ పరుగూలేదు! అసలు నూటికి కొలికిప్రాప చెప్పమంటే దొంగలకు గుండెలుండవు!'

'పోలీసులు పట్టుకుంటేకొంపారదూ?'

'కాంతం! పోలీసులు - ఇప్పుడేమన్నా అసాధ్యమే! నీవే వినలేవ్ గా! పోలీసులకు నా పేరెట్లా తెల్సింది?! ..ముఠా నాయకులంతా వారికి తెల్సు! - అసలు దొంగలుంటేనే పోలీసులుంటారు - పోలీసులుంటేనే దొంగలూ ఉండేది!! తెలియదు నీకింకా. ఇంకా నేను చేసిన ప్రతాపాలన్నీ చెబితే ఆశ్చర్యపడుతుంటావో, హడిలి పోతావో గూడ!'

అయోమయంలా కాంతమ్మ గొంతులో నుండీ 'ఊఁ' అనేధ్వనే రాలేదు, ఈచివరి మాట వినేసరికి! రామయ్యకు ఇదంతా వినటమూ, అమ్మాతె మూకొకుండా వుంది! చుట్టమీద చుట్ట తగలేస్తున్నాడు బండి మర్నాడు సరీగ్గా రెండు ఝాములకల్లా రామయ్య ఇంటి ముందుకొచ్చి ఆగింది. రామూర్తి తోసుకాచుని బండి తోలుకు రాగట గూని బండితోటే ఊరంతా ఒక్కసారి ఒరిగింది వీరి గుమ్మంలోకి! కాంతమ్మ సిగ్గు తోగబగబా ఇంట్లోకి ఉరికింది రంగయ్యతాత నోట్లో చుట్ట అవళంగా వదిలేసి, రామ్మూర్తిని, 'మా నాయనా' అంటూ కౌగిలించుకున్నాడు!

Edited, Printed & Published by S. Sambhu Prasad at the Andhra Patrika Press, 7, Thambu Chetty St Mdraas